

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

సోమవారం | 06 నవంబర్ 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం)ను గెలిపించాలి



2లో...

ఓటును వినియోగించుకోవాలి



2లో...

శారీక శ్రమ చేయాలి



2లో...

పటాన్‌చెరు అసెంబ్లీ ఎన్నికల బరిలో..

కార్మిక ఉద్యమ నేత

- ఉమ్మడి జిల్లా సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులుగా బాధ్యతలు
- పారిశ్రామిక ప్రాంతంలో బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం
- అనేక కంపెనీల యూనియన్ ఎన్నికల్లో విజయం
- కార్మికులు, పేదల పక్షాన పోరాడిన సీపీఐ(ఎం)

సీపీఐ(ఎం) అభ్యర్థిగా జొన్నలగడ్డ మల్లికార్జున్





నవ తెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పటాన్‌చెరు అసెంబ్లీ ఎన్నికల బరిలో కార్మిక ఉద్యమ నాయకులు జొన్నలగడ్డ మల్లికార్జున్ నిలవనున్నారు. రాష్ట్రంలోని 17 స్థానంలో సీపీఐ(ఎం) పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జోన్నలగడ్డ మల్లికార్జున్ పోటీ చేయనున్నారు. ఆయన పేరును ఆదివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) దాని అనుబంధ కార్మిక సంఘం సీఐటీయూ ఇతర ప్రజాసంఘాలకు బలమైన ప్రజాదరణ ఉంది. అనేక కార్మిక ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలు నడిపిన సీపీఐ(ఎం) ఎన్నికల్లో పోటీ చేయడంతో కార్మికులు, ఉద్యోగులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని పాశంమైలారం, పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, రామచంద్రపురం వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలు సైతం

2లో...

మెదక్ చరిష్మాలో

హ్యాట్రిక్ సాధ్యమేనా?

- ఇప్పటి వరకు 16 ఎన్నికల్లో చుక్కెదురు
- అభ్యర్థులను వరించని వరుస విజయాలు
- బీఆర్ఎస్ అభ్యర్థి పద్మకు ప్రజాశీర్వాదం దక్కేనా..?
- చర్చనీయాంశంగా మారిన ఎన్నికలు

నవతెలంగాణ - మెదక్

దేశ రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ చరిష్మాలో హ్యాట్రిక్ విజయం సాధ్యమేనా అనే చర్చ జోరుగా సాగుతోంది. మెదక్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన 16 ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి వరుస విజయాలను

2లో...



ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ - పటాన్‌చెరు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్అండ్‌బీ, ఎన్నికల విభాగపు సిబ్బంది, అధికారులతో ఆదివారం గీతం యూనివర్సిటీలోని సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లు, పాటించాల్సిన నిబంధనల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆయా ఏర్పాట్లు చేపట్టాలని, అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసీఐ సూచనల మేరకు కౌంటింగ్ హాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను, అబ్జర్వర్‌లకు సంబంధించి చేసుకోవాల్సిన ఏర్పాట్లు, రాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎలా చేయాలో, ఆర్ఓల బాధ్యతలు తదితర

2లో...



ఓట్ల లెక్కింపు వరకు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ
సిద్ధిపేట కలెక్టరేట్



ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్ని కల 2023 సంద ర్భంగా ఓట్ల లెక్కింపు ముగిసే వరకు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ప్రజలు ఎవరూ ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టర్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

సీపీఐ(ఎం)ను గెలించాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించండి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవ తెలంగాణ కొమురవెల్లి

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తడానికే సీపీఐ(ఎం) జనగామ నియోజకవర్గ అభ్యర్థి కనకారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలనే ఎజెండాగా మార్చుకొని పార్టీ పోరాటం చేస్తోందని చెప్పారు. మోకు కనకారెడ్డి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా జనగామ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారని, అతనిని ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట, మండలాల్లో పార్టీ పటిష్ఠంగా ఉందన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు గెలిచారని గుర్తు చేశారు. ప్రజలు సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తే అవకాశం ఇవ్వాలన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న నిరంతరం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకే ఎర్రజెండా పార్టీ ఎమ్మెల్యే గెలవాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి, సర్పంచ్ లు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారీ, బక్కెల్లి బాలకిషన్, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, దాసరి చక్రపాణి, మేకల కృపాకర్, సార్ల యాదయ్య, ఆరుట్ల రవి పాల్గొన్నారు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశానుసారం ఎర్రవల్లి, పల్లెపహాడ్, సింగాటం, ఏటిగడ్డ కిష్టాపూర్, వేములగట్టులో సిఐ జానిరెడ్డి, అదనపు సిఐ రంగకృష్ణ, కేంద్ర బలగాల అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, ఓటు హక్కు విలువలపై ఆదివారం అవగాహన కల్పించారు. సందర్భంగా సిఐ జానిరెడ్డి మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలన్నారు. మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఐ లు శంకర్, పార్శరాములు పాల్గొన్నారు.

శారీరక శ్రమ చేయాలి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

శారీరక శ్రమ నిత్య జీవితంలో ఒక భాగం కావాలని, ఆరోగ్య పరిరక్షణ కోసం రన్నింగ్, వాకింగ్, యోగా, సైక్లింగ్, స్విమ్మింగ్ చేయాలని సీపీ ఎన్.శ్వేత అన్నారు. ఆదివారం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు రన్నర్స్‌కు టీషర్ట్స్ పంపిణీ చేశారు. వారితో కలిసి 5కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పది కాలాలపాటు పదిలంగా కాపాడుకోవడానికి, ఆక్టివ్ లైఫ్ స్టైల్ మనందరి జీవితంలో విడదీయరాని విశేషమైన భాగంగా మారాలని సూచించారు. పరుగెత్తడం మన జీవితంలో విడదీయరాని భాగంగా మార్చుకోవాలన్నారు. 70 సంవత్సరాల వయసులో కూడా మారథాన్ పరుగు చేయగల శారీరక పటుత్వం సంపాదించాలన్నారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, ట్రీటౌన్ సిఐ భాను ప్రకాష్, వన్ టౌన్ సిఐ కృష్ణారెడ్డి, పీఆర్టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

నవతెలంగాణ-బెజ్జంకి

ఎల్లంపల్లికి చెందిన కుసుంబ అర్జున్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం విదితమే. ఆదివారం శివసేన యూత్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. శివసేన యూత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విషయాలపై కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, రాండ మైజేషన్ ఎప్పు డెప్పుడు చేయాలన్న వాటిపై రిటర్నింగ్ అధికారులకు వివరించారు .కౌంటింగ్ హాల్ కు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండా లని రెండు వైపులా గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వాహన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. అదేవిధంగా ఇంటర్నెట్ సౌకర్యం ఉండాల న్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాల్లో కావలసిన వసతులు, ఆయా ఏర్పాట్లు ప్రణాళిక తో చేయాలన్నారు. ఆయా ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులు ముందస్తుగా పరిశీలించుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు నకు సంబంధించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్నింటిపై పూర్తి అవగాహనతో చేయాలన్నారు.ఈనెల 20 లోగా వంద శాతం ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు.అలాగే పి ఓ , ఏ పి ఓ ల శిక్షణలు పూర్తి చేయాలని, సువిధలో అనుమతులను వెంట వెంటనే ఇవ్వాలని, ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ నగేష్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి, జహీరాబాద్ ఆందోల్, పటాన్ చెరు, నారాయణఖేడ్ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి అవినాష్ నాయక్ పాల్గొన్నారు.

మెదక్ చరిష్మాలో హ్యాట్రిక్ సాధ్యమేనా ?

(మొదటి పేజీ తరువాయి)

సొంతం చేసుకొని హ్యాట్రిక్ రికార్డును కైవసం చేసుకున్న దాఖలాలు లేవు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కరణం రాంచందర్‌రావుకు రెండుసార్లు హ్యాట్రిక్ విజయం దూరమైంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తరువాత వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి మెదక్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మాదేవేందర్‌రెడ్డికి ఆ పార్టీ అధిష్టానం మూడోసారి సైతం టిక్కెట్ కేటాయించడంతో ప్రజాశీర్వాదం దక్కేనా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. మెదక్ నియోజకవర్గంలో 1952 నుంచి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు మొత్తం 16 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులను ఓటర్లు ఆదరించారు. ఆరుసార్లు తెలుగు దేశం పార్టీకి, 5 సార్లు కాంగ్రెస్, రెండు సార్లు బీఆర్ఎస్, సీపీఐ, జనతా, స్వతంత్ర అభ్యర్థులకు ఒక్కోసారి అవకాశం కల్పించారు. 1980లో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసిన ఇందిరాగాంధీని దేశ ప్రధాన మంత్రిగా, మెదక్ ఎమ్మెల్యేగా ఐదు సార్లు గెలుపొందిన కరణం రాంచందర్ రావు టీడీపీ ప్రభుత్వంలో రెండు సార్లు మంత్రిగా, తెలంగాణ ఏర్పాటు తరువాత ఎమ్మెల్యేగా గెలుపొందిన పద్మాదేవేందర్ రెడ్డిని తెలంగాణ తొలి మహిళా డిప్యూటీ స్పీకర్‌గా అందించిన ఘనత ఈ ప్రాంతానికి ఉంది.

పద్మకు హ్యాట్రిక్ సాధ్యమేనా..?

మెదక్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈసారి 17వ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. 1952లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్‌రావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1957లోనూ వెంకటేశ్వర్‌రావు వరుసగా రెండోసారి గెలుపొందారు. 1962లో జరిగిన ఎన్నికల్లో సీపీఎం పార్టీ నుంచి ఆనందాబాయి గెలుపొందడంతో వెంకటేశ్వర్ రావు హ్యాట్రిక్ విజయం దూరమైంది. ఆ తరువాత 1967లో రామచంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1972లో కరణం రాంచందర్‌రావు స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. 1978లో ఎస్. లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు.1983లో రాంచందర్‌రావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలిచి గెలిచారు. ఆ తరువాత 1985లో జరిగిన ఎన్నికల్లో తిరిగి రాంచందర్‌రావు గెలిచారు. కానీ 1989లో కాంగ్రెస్ అభ్యర్థి నారాయణరెడ్డి గెలవడంతో రాంచందర్ రావుకు రెండో సారి హ్యాట్రిక్ విజయం దూరమైంది. 1994 లో రాంచందర్‌రావు తెలుగు దేశం పార్టీ నుంచి గెలిచారు. 1999లో మరోసారి గెలుపొందిన రాంచందర్‌రావు 2002లో హఠాన్మరణం చెందడంతో అతడి సమీపబంధువు కరణం ఉమాదేవి ఉప ఎన్నికల్లో నిలిచి గెలిచింది. ఆ తరువాత 2004లో పట్లోళ్ల శశిధర్ రెడ్డి జనతా పార్టీ నుంచి బరిలో నిలిచి గెలిచారు. 2009లో మైనంపల్లి హనుమంతరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత 2014లో పద్మాదేవేందర్‌రెడ్డి టీఆర్ఎస్ అభ్యర్థిగా నిలిచి భారీ మెజారిటీతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లోనూ పద్మాదేవేందర్‌రెడ్డికి టిక్కెట్ రావడంతో భారీ మెజారిటీతో గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ముచ్చటగా మూడోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మకు అవకాశం కల్పించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం పద్మకు సాధ్యమేనా అనే చర్చ జోరుగా సాగుతోంది. ప్రజాశీర్వాదంతో పద్మాదేవేందర్‌రెడ్డి ఈసారి ఎనికల్లో గెలిస్తే చరిత్రాత్మకం అవుతుందని అభిప్రాయం.

పటాన్‌చెరు అసెంబ్లీ ఎన్నికల బరిలో కార్మిక ఉద్యమ నేత

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడే ఉన్నాయి. ఈ ప్రాంతంలో కార్మికులు ఉద్యోగులు పట్టణ పేదల సమస్యలపై సీపీఐ(ఎం) అనేక పోరాటాలు సాగించింది. తెల్లాపూర్ బొల్లారం అమీన్పూర్ మున్సిపాలిటీలతో పాటు నాలుగు కార్పొరేషన్ డివిజన్ పరిధిలో సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘానికి పటిష్టమైన నిర్మాణం ఉన్నది. పట్టణ పేదలకు హిందూ ఇళ్ల స్థలాల సమస్యలపై సీపీఐ(ఎం) నిలబడి పోరాడింది. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం పెద్దల్ని కదిలించి పోరాటాలు నడిపింది. అమీన్పూర్ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అనేకమైన స్లమ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటాలు నడిపింది. పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు పర్మనెంట్ కాంట్రాక్ట్ అంశాలపై సీఐటీయూ రాజీలేని పోరాటాలు నడిపింది. వందల సంఖ్యలో ఉన్న పరిశ్రమల్లో సీఐటీయూ నాయకత్వంలో వేతన ఒప్పందాలు కుదిరిస్తూ ఉద్యోగుల సంక్షేమం భద్రత కోసం సమశీల పోరాటాలు నడిపింది. కార్మికుల వేతనాలు పర్మినెంట్ ఉద్యోగ భద్రత పీఎఫ్ ఇఎస్ఐ వంటి సమస్యలపై పోరాడిన అతిపెద్ద కార్మిక సంఘం సీఐటీయూ. పటాన్చెరు నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, మంచినీటి సమస్యలపై ప్రజలు కదిలించి ఆందోళనలు నిర్వహించింది. వందలది కంపెనీలలో సీఐటీయూ గుర్తింపు సంఘంగా ఉన్నది. పాలక పార్టీల భ్రమలు తప్ప నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం జరిగిన కృషి ఏమి లేదు. పారిశ్రామిక వాడల్లో కాలుష్యం రోడ్లు విధ్వంసం, పరిశ్రమల నుంచి వ్యర్థాలు, దుర్గంధం నుండి ప్రజల్ని కాపాడాలని సీపీఐ(ఎం) ఆందోళన చేసింది. కార్మికులు పట్టణ పేదలు మధ్యతరగతి ప్రజల సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేస్తూ వచ్చింది. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసింది. నిత్యావసరాల ధరలు తగ్గించాలని ప్రజల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల లోకాన్ని కదిలించి సీపీఐ(ఎం) పోరాటాలు నడిపింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బాసటగా నిలిచింది సీపీఐ(ఎం). వేలాది మంది కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు నాయకత్వం వహించింది. ఉపాధ్యాయులు ఉద్యోగుల పిఆర్సి సమస్య బదిలీలు వేతనాల సమస్యలపై సీఐటీయూ ముందుండి పని చేసింది. నిధులు నియామకాలు అనే నినాదంతో సాధించుకునే తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అనేక పోరాటాలు చేసింది. పటాన్చెరువు పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల ఐఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని సుదీర్ఘకాలం ఉద్యమిస్తూ వస్తుంది. ప్రభుత్వ రంగంలో ఐటిఐలు పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వృత్తి నైపుణ్యం పెంపొందించాలని అనేక కార్యక్రమాలు చేసింది.

విద్యార్థి, కార్మిక ఉద్యమాల్లో మల్లికార్జున్

సీపీఐ(ఎం) అభ్యర్థిగా పటాన్చెరు నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న జొన్నలగడ్డ మల్లికార్జున్ 1964 ఏప్రిల్ 4న జొన్నలగడ్డ కనకదుర్గమ్మ సత్యనారాయణ దంపతులకు జన్మించారు. ఆయనకు కూతురు కుమారుడు ఉన్నారు. మల్లికార్జున్ భార్య లక్ష్మీ కుమారి ప్రగతినగర్ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆమె కార్పొరేటర్‌గా కొనసాగుతున్నారు. మల్లికార్జున్ రాజకీయ నేపథ్యం పరిశీలిస్తే 1979లో విద్యార్థులు క్రియాశీలకంగా పని చేసే సీపీఐ రాజకీయాల వైపు వెళ్లారు. 1985 నుండి శాండ్విక్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేశారు. సీఐటీయూ క్రియాశీలక సభ్యునిగా హాల్విన్ వాజ్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేశారు. 2000 సంవత్సరం నుంచి సీపీఐ(ఎం) పూర్తి కాలం కార్యకర్తగా ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నారు. 1990లో ఉమ్మడి మెదక్ జిల్లా సిఐటి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని పాశమైలారం పటాన్చెరువు రామచంద్రపురం బొల్లారం తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పరిశ్రమలలో యూనియన్ అధ్యక్షునిగా కొనసాగుతున్నా రు. సంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద పరిశ్రమ కావున తోషిబా కీర్తి పెన్నార్ ఎనర్జీ వంటి అనేక భారీ మధ్య తరహా పరిశ్రమలలో ఆయన నాయకుడిగా ఉన్నారు. రానే బ్రేక్ లైనర్ సుగుణ ఇండియా పరిశ్రమల్లో కూడా ముఖ్య నాయకుడిగా కొనసాగుతున్నారు. పరిశ్రమల యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో అనేక మంది ప్రత్యర్థులను, ప్రత్యర్థి సంఘాల సీనియర్ నాయకులపై జొన్నలగడ్డ మల్లికార్జున్ విజయం సాధించారు. 2016 నుంచి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికై కార్మిక నిర్మాణం కోసం అంకితమై పని చేస్తున్నారు. 2023 మే లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కనీస వేతనాల సలహా మండలి లో ప్రభుత్వం చేత కార్మిక నాయకుడిగా ఆయన మండల సభ్యులుగా ఎన్నికై కొనసాగుతున్నారు. పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అనేక కంపెనీలలో మెరుగైన వేతన ఒప్పందాలు కుదురుంచడం కార్మికుల ధైర్యం దిన సమస్యలపై పోరాటంలో ఆయన ముందున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి సత్యవతి రాథోడ్

నవ తెలంగాణ నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు అన్ని రంగాలలో న్యాయం జరిగిందని గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంతో ఎంతోమంది గిరిజనులు సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా ఎన్నికయ్యారన్నారు. హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో బంజారా భవనాన్ని కెసిఆర్ నిర్మించారన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో రూ.54 కోట్లతో ప్రతి గిరిజన తండాలో సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. మరో రూ.140 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జడ్పీటీసీ బాబ్యా నాయక్ ,బిఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్ ,రమేష్ నాయక్, రాజేందర్ నాయక్ తో పాటు గిరిజన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



వైకుంఠధామం, దళిత కమ్యూనిటి భవనం పూర్తయ్యేది ఎప్పుడు?

నవతెలంగాణ- నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను, దళితులకు కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఒక్కొక్క వైకుంఠ దామానికి రూ.12.50 లక్షల చొప్పున ప్రభుత్వము కేటాయించినది. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో వైకుంఠధామం పూర్తి కాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం కారణంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన వైకుంఠధామాలు నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో 10 సంవత్సరాల క్రితం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన దళిత కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసి పిల్లర్ల వరకే నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా పనులు నిలిచిపోయాయి. పాలకులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితుల బతుకులు మాతత్రం మారడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తయ్యేలా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.




బచ్చురాజుపల్లి దళిత కమ్యూనిటీ భవనం, నస్కల్ గా్రామంలో వైకుంఠధామం

ఇంటింటి ప్రచారం చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే అని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్, చిటోజిపల్లి, గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించారని, తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని మండలాల్లో దివంగత ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప, ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. ఇటీవల ఉప ఎన్నికల్లో తుపాకి రాముని మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ రఘునందన్ రావు అభివృద్ధి చేయకుండా మాటలతో పబ్బం గడుపుతున్నాడని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, నార్సింగి మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి పట్టణంతో పాటు మండలంలోని నర్సంపల్లి, పెద్ద తాండా, భీంరావ్ పల్లి, వల్లూరులలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెఱకు శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి రోడ్ షో, ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని, ఇప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గత ఎన్నికలలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. తనను గెలిపిస్తే గుడిసె లేని దుబ్బాక చేస్తానని, అందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తానన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అకుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్రీయ సేవా దల్ కార్యదర్శి యాదగిరి, మైనారిటీ అధ్యక్షుడు రఫిక్, ఇంద్రసేనారెడ్డి, బాచి, రాజేష్ గౌడ్,అన్వర్, ఇమ్రాన్, తేజ, శ్రీధర్ రెడ్డి, శేంకర్ నాయక్, రాముల నాయక్,సుధాకర్, ప్రశాంత్, తేజ, స్వామి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వెల్దుర్తి : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా ఓటర్లకు తెలియజేస్తూ ఆదివారం మాసాయిపేట మండల పరిధిలో పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి పలువురు నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలందిస్తూ అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో సందర్భంగా మరిన్ని గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నర్సాపూర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుతాడి నర్సింలు

నవ తెలంగాణ-నర్సాపూర్



కుతాడి నర్సింలు బయోడేటా
తల్లిదండ్రులు.: పోచమ్మ-పాపయ్యలు
విద్యార్హత :బి.టెక్ డిస్ కంటిన్యూ.
గ్రామం. మూట్రాజీపల్లి.
మండల కౌడిపల్లి, మెదక్ జిల్లా.

నర్సాపూర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుతాడి నర్సింలును బీఎస్పీ అధిష్టానం ప్రకటించింది. కుతాడి నర్సింలు విద్యార్థి దశలో విద్యార్థుల సమస్యల కోసం హైదరాబాద్ జంట నగరాల్లో చురుగ్గా పాల్గొని బహుజన నాయుకుడిగా ఎన్నో సమస్యలపై పొరాడారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎయిర్ ఇండియాలో టెక్నిషన్‌గా పని చేస్తూ మేనేజర్ స్థాయికి చేరుకొని అంచలంచలుగా ఎదుగుతూ తన ఉద్యోగరిత్యా జీవితాన్ని కొనసాగించారు.

రాజకీయ ప్రస్థానం

కుతాడి నర్సింలు 1984 కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా పనిచేశారు. బీఎస్పీ పార్టీలో 2022 నుంచి పనిచేస్తూ ప్రస్తుతం మెదక్ జిల్లా అధ్యక్షుడి కొనసాగుతున్నాడు. కుతాడి నర్సింలును బీఎస్పీ అధిష్టానం నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా కుతాడి నర్సింలు మాట్లాడుతూ.బీఎస్పీ అధిష్టానం తనపై నమ్మకంతో నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు.బీఎస్పీ అధినేత్రి మాయావతి, రాష్ట్ర ఇంచార్జి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని తీసువస్తామన్నారు. బీఎస్పీ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు.

గ్రామాల అభివృద్ధియే బీఆర్ఎస్ లక్ష్యం

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

గ్రామాల అభివృద్ధియే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి హవేలి ఘనపూర్ మండలంలో తొగుట, మద్దుల్వాయి, ముత్తాయికోట, కుచన్ పల్లి, ఫరీద్ పూర్, వాడి రాజపేట్, కొత్తపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓడినా, గెలిచినా మీ మధ్యనే ఉన్నానని, 20 సంవత్సరాల నుంచి ఆపద, పండుగలు వచ్చినా మీతోటే గడిపానన్నారు. నియోజకవర్గం అభివృద్ధియే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు. సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేరడానికి నిబద్ధతతో పనిచేశామన్నారు. ప్రజల్లో వస్తున్న చైతన్యం చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు పుకార్లు పుట్టించి ప్రజలను తప్పుదోవ పట్టేలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలతో లబ్ది పొందారన్నారు. బూరుగుపల్లి నుంచి వాడి రాజపేట కొత్తపల్లి వరకు కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. వాడి గ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మకూడదని, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో



కొస్తే బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు చూయించి నిలదీయాలన్నారు. మైనంపల్లి జూటా మాటలు ప్రజలు నమ్మకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, హవేలీ ఘనపూర్ మండల ఇంచార్జ్ బాల్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, సర్పంచులు మంద శ్రీహరి, అనురాధ కృష్ణ, శ్వేత, సౌందర్య వినోద్, యామిరెడ్డి, సరితా సాయ గౌడ్, సంధ్యారాణి సాయిలు, దేవా గౌడ్, ఎంపీటీసీ జ్యోతి సిద్ధారెడ్డి, జ్యోతి ప్రవీణ్, మండల నాయకులు సతీష్ రావు, మేకల సాయిలు, బ్రహ్మం, సాయిలు, సిద్ధిరాం రెడ్డి,రామ చంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, బాలరాజుపడాల, ఆ గ్రామాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హంసి బాయ్

మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక

నవతెలంగాణ-చిలిపిచెడు

బీఆర్ఎస్ పార్టీకి చెందిన నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హంసి బాయి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలిపిచెడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం చిలిపిచేడ్ జెడ్పీటీసీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా నర్సాపూర్ గడ్డపై ఎగరడం ఖాయమన్నారు. నిరంతరం పార్టీ కోసం పని చేస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో కృష్ణ గౌడ్, సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి గంగుల రుక్మారెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట : పాపన్నపేట మండలంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఒకరి వెంట మరొకరు కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్నారు. తాజాగ శనివారం సాయంత్రం మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామానికి చెందిన కీలక నేత గంగుల రుక్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆయనతో పాటు తిమ్మానగర్ రాజేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి సహ సుమారు 70 మంది అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా గంగుల రుక్మారెడ్డి మండలంలో కీలక నేతగా అప్పటి రెండవ అతిపెద్ద పంచాయతీ పొడిచన్ పల్లి గ్రామ సర్పంచ్‌గా 1988లో టీడీపీ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. అనంతరం కొత్తపల్లి సొసైటీకి చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉన్న నాయకుడు కావడం విశేషం. మండలానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు రుక్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ బలం మరింత పెరిగింది. వీరి చేరిక బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఒంటెద్దు పోకడలే తాను పార్టీ మారడానికి ప్రధాన కారణమన్నారు. దాంతో పాటు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కనీస గౌరవం ఇవ్వకపోవడం, గ్రామంలో ఇసుక తరలింపు వంటివి పార్టీ మారడానికి కారణమన్నారు. తెలుగుదేశంలో సుదీర్ఘకాలం పనిచేసి, గ్రామంలో మంచి పట్టున్న నాయకుడు రుక్మారెడ్డి చేరికతో పాపన్నపేట కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరిగింది. రుక్మారెడ్డి చేరికను స్వాగతిస్తున్నామని ఆయన చేరిక శుభసూచకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-చేగుంట

మండలంలోని బోనాల, కిష్టాపూర్ గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిష్టాపూర్ గ్రామం నుంచి వందమంది, బోనాల గ్రామం నుంచి సుమారు 45 మంది, కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింహులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు పింఛన్ ఇచ్చింది కేసీఆర్

నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో బీడీ కార్మికులను ఆదుకొని వారికి పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఉల్లి తిమ్మాయిపల్లి, అనంతసాగర్ గ్రామాలలో ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం ప్రచారం నిర్వహించారు.



గల్లిగల్లిలో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధరతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లి తిమ్మాయిపల్లి సర్పంచ్ నీరుడి సత్తెమ్మ, అనంతసాగర్ సర్పంచ్ వెంకటేశం గారి లక్ష్మీ సిద్దిరములు, నాయకులు భక్కి రమేష్, మహమ్మద్ నదీమ్, జీవన్ రెడ్డి, ఎంపిటిసి హెలియా నాయక్, వెంకటేశంగారి మధు, గొట్టాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసత్య ప్రచార మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి, మూసాపేట్ గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ నేడు గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయి అంటే ముఖ్యమంత్రి కెసిఆర్ చూపిన చొరవేనని అన్నారు .పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సూచించారు ,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డి మాట్లాడుతూ మీ ఆడపడుచుల నన్ను దీవించి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సేనాధిపతి, లావణ్య రవి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, జడ్పిటిసి భ బ్య నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణానికి చెందిన జవన రమేష్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తన మూడు కాళ్ల చక్రాల వాహనానికి బీఆర్ఎస్ స్టిక్కర్లను వేసుకొని ప్రచారం చేస్తున్నారు.

తెలంగాణ సాహిత్య దిగ్గజం దాశరథి

- కవి ఉండ్రాళ్ల రాజేశం



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రజల కన్నీళ్లను రచనలుగా మలిచి నిజాం నిరంకుశంపై పోరాటం చేసిన కవి దాశరథి అని, తెలంగాణ సాహిత్య దిగ్గజం దాశరథి అని కవి ఉండ్రాళ్ల రాజేశం అన్నారు. దాశరథి వర్ధంతి సందర్భంగా కవులు కోణం పర్శరాములు, బస్వ రాజ్ కుమార్ లతో కలిసి ఆదివారం సిద్దిపేటలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిలిచి, ప్రజా చైతన్యం కొరకు పాటుపడిన దాశరథి బాటలో కవులందరం నడవాలని, తెలంగాణ కోటి రతనాల వీణ అన్న కవి దాశరథి అని అన్నారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంలో సమరం, గాలిబ్ గీతాలు రచనలతో పాటుగా, సినిమా పాటలు సైతం రాసి ప్రజల గుండెల్లో నిలిచారనీ అన్నారు. ప్రజాచైతన్యమై సాగుతున్న దాశరథిని ఖైదీ చేసినా బొగ్గుతో జైలు గోడలపై పద్యాలు రాసి, ఉద్యమస్ఫూర్తిని చాటాడనీ అన్నారు. కేంద్ర సాహిత్య పురస్కారం అందుకోవడమే గాకుండా ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా పనిచేశారనీ అన్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో దివిటిగా నిలిచి, పద్యాన్ని పదునైన ఆయుధముగా చేసుకుని ప్రజా చైతన్యమై సాగిన దాశరథి కృష్ణమాచార్య స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దు

- దాచారంలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బెజ్జంకి: 'బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బంధు పథకాలకు అర్హులైన నిరుపేదలను విస్మరించి బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు తమకనుగుణంగా వ్యవహరించే వారిని, వారి కార్యకర్తలను లబ్ధిదారుల ఎంపిక చేసుకున్నారు. ఇప్పుడు ఓట్ల కోసం మిమ్మల్ని లబ్ధిదారుల ఎంపిక చేస్తామని ప్రలోభాలకు గురిచేస్తూ మరోసారి మోసం చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు' అని కాంగ్రెస్ పార్టీ దాచారం గ్రామశాఖాధ్యక్షుడు రంగోని రాజు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై రంగోని రాజు అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణను భారీ మేజారిటీతో గెలిపించాలని ప్రజలను రాజు అభ్యర్థించారు. నాయకులు వడ్లకొండ శ్యాం,తప్పెట పర్శరాములు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు సాయం

నవతెలంగాణ-బెజ్జంకి: మండల కేంద్రానికి చెందిన బొమ్మిడి నరేందర్ అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘం అధ్వర్యంలో మృతుని కుటుంబానికి మరణ సహాయంగా రూ.2 వేలు అందజేశారు. పొదుపు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

హుస్నాబాద్‌లో ప్రచార జోరు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ ప్రచారం
- ఇంటింటి ప్రచారం చేపట్టిన నాయకులు
- అభ్యర్థిని ప్రకటించని బీజేపీ





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని పోటాపోటీగా చేపడుతున్నారు. నియోజకవర్గంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ చిగురుమామిడిపల్లి, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో 160 గ్రామాలున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ 130 గ్రామాలలో ఇప్పటికే ప్రచారాన్ని పూర్తి చేసుకున్నారు. గ్రామాలలో ప్రధాన కూడలిలో, చౌరస్తాల వద్ద బిఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రం, గ్రామాల వారిగా అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు గ్రామ గ్రామాన డబ్బు చప్పులు, కోలాటాలతో మహిళలు, బిఆర్ఎస్ నాయకులు స్వాగతం పలుకుతూ అభివృద్ధి పనులను వివరిస్తూ, బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 30 గ్రామాలలో మాత్రమే ఇప్పటివరకు ప్రచారం చేశారు. మిగతా గ్రామాలలో కూడా వేగం పెంచి ప్రచారం చేపట్టనున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు గ్రామాలను పర్యటిస్తుండగా వివిధ పార్టీల ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. కాంగ్రెస్ అభిమానులు, పార్టీ నాయకులు ఆరుగ్యారంటీల మేనిఫెస్టో ప్రచారం చేపట్టారు. కార్యకర్తలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఎస్పీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఎస్పి తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని , నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పిస్తామని ప్రచారం చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో అభ్యర్థి, కార్యకర్తలు ప్రచారం చేపట్టలేదు. బిజెపి నుంచి బొమ్మ శ్రీరామ్, జేన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కర్ణ కంటి మంజుల రెడ్డి, లక్కిరెడ్డి తిరుమల నలుగురు అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉండగా, నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అభ్యర్థిని బిజెపి అధిష్ఠానం ఖరారు చేయలేదు.



కేసీఆర్‌ను ఆశీర్వదించాలి

నవతెలంగాణ-వర్గల్

పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఢిల్లీ పెత్తనాన్ని సహించేది లేదని వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకటరెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బాల్రెడ్డి, మండల పార్టీ వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గౌరారంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు కులాలు, మతాలు, వర్గాల పేరిట విభజించి పాలిస్తుండగా, ప్రజలు సంఘటితంగా ఉండి వాటిని తిప్పికొట్టాలని సూచించారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా సీఎం కేసీఆర్ సమాజ హితాన్ని కాంక్షిస్తూ సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు స్పష్టం పేదల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని కెసిఆర్ చేర్చగా, రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్టు , కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ , దళిత బంధు , మైనారిటీ బంధు వంటి పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు . ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు మేనిఫెస్టోలు విడుదల చేస్తుండగా , అందుకు భిన్నంగా పేద ప్రజల అభ్యున్నతి టార్గెట్ గా కెసిఆర్ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నట్లు చెప్పారుజ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ వేలకోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు మంజూరీ చేశానపి. మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, రైతుబంధు చైర్మన్

చేశారు.



శ్రీనివాస్ రెడ్డి, కో-ఆపరేటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పోచయ్య, నేతలు మధుసూదన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కేశవరెడ్డి, జయపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి గౌడ్, కనక రాజు, కృష్ణ గౌడ్, డాక్టర్ గణేష్, లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువతను మందుకు బానిసలుగా చేసిన బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మందుకు బానిసలుగా మార్చి బీఆర్ఎస్ పార్టీ తమ వెంట తిప్పుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక తాడురి బాలగౌడ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో కాంగ్రెస్ నేతలం అందరం సమష్టిగా అధికార బి అర్ ఎస్ ను ఎదుర్కొంటామని, మంత్రి హరీశ్ రావును ఓడిస్తామని అన్నారు. సిద్దిపేట అభివృద్ధి చెందితే నిరుద్యోగం ఎందుకు ఉందనీ, ఒక్క కంపెనీ అయినా తెచ్చారా అని మంత్రిని ప్రశ్నించారు. సిద్దిపేట ఒక బంగారు పల్లెం కానీ... అందులో అన్నం ఉండదని అన్నారు. స్థానిక కూలీలను విస్మరించి ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారికే ఉపాధి కల్పిస్తున్నారనీ, సర్కారు నిర్మించే భవనాలకు సైతం ఇతర ప్రాంతాల కూలీలకె అవకాశం కల్పిస్తున్నారనీ ఆరోపించారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఇలాకాలో పెద్ద పెద్ద భవనాలు ఉన్నాయి తప్ప పేదలకు వైద్యం లభించడం లేదన్నారు. అన్ని వసతులు, అద్భుత సదుపాయాలు ఉన్నాయని చెబుతున్న మంత్రి.. మొన్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కత్తి పోటు కు గురైతే ఎందుకు సిద్దిపేట సర్కారు ఆస్పత్రి కి తరలించ లేదనీ ప్రశ్నించారు. వంద కిలోమీటర్ల దూరం ఉన్న హైదరాబాద్ కార్పొరేట్ ఆస్పత్రికి ఎందుకు తరలించారన్నారు. మీ వైద్యం మీద మికే నమ్మకం లేదా , పేదలకు ఒకరకంగా, ధనికులకు మరో రకంగా వైద్యం అందిస్తారా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు, కాలువల పేరిట పేదల భూములు లాక్కున్నారనీ, లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారనీ అన్నారు. ఐదు సంవత్సరాలలో జరిగే అభివృద్ధిని మామ, అల్లుళ్ళు 33 సంవత్సరాల పరిపాలనలో చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్ కు ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రతినిధులు గూడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, ఖలిముద్దీన్, మీసం నాగరాజు, సతీష్, లక్ష్మి, అత్తూ , బర్మ రామచంద్రం, సీతా బాలు, అనిల్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

పల్లాకు మద్దతుగా జనగామకు తరలివెళ్లిన కుర్మ సంఘం నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

గొల్ల కురుమల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని గొల్ల కురుమల సంఘం చేర్యాల మండల అధ్యక్షుడు శెవెళ్ల రాజయ్య తెలిపారు.జనగామ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం జనగామ నియోజకవర్గ కేంద్రలో నిర్వహించిన కుర్మ సంఘం ఆత్మీయ సమ్మేళన సభకు చేర్యాల నుంచి గొల్ల కురుమలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చేర్యాలలో రాజయ్య మాట్లాడుతూ గొల్ల, కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. యాదవ, కుర్మలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకోలేదని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు కుర్మ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు పలుకాలని కోరారు.

అభివృద్ధి మాంత్రికునికే మా మద్దతు



నవతెలంగాణ-సిద్దిపేట

రంగధాంపల్లి అభివృద్ధికి అపర భగీరథుడు, మంత్రి హరీశ్‌రావు అన్ని విధాలా కృషి చేశారని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, కౌన్సిలర్ రేణుక తిరుమల్ రెడ్డి అన్నారు. ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ మద్దతు హరీశ్‌రావుకే, బీఆర్ఎస్ పార్టీకే అంటూ సిద్దిపేట మున్సిపాలిటీ మూడోవార్డు రంగధాంపల్లి రెడ్డి కుల సంఘం సభ్యులు మద్దతు ప్రకటించారు. మద్దతు పత్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు,వంగ నాగిరెడ్డి, రేణుక తిరుమల్ రెడ్డి, ఐలయ్య యాదవ్ లకు ఆదివారం అందజేశారు. అనంతరం రాజనర్సు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటి వాకిట్లోకి త్రాగునీరు అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో మం డలానికి ఒకటి, రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండేవని నేడు ఊరికో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి రైతన్న ఎదిగేలా బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందన్నా రు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, మంత్రి హరీశ్ రావుకే మద్దతుగా ఓట్లన్నీ పడ్డాయని, ఈ ఎన్నికల్లోనూ మద్దతు తెలుపుతూ ఓట్లన్నీ మంత్రి హరీశ్ రావుకే వేసి లక్షన్నర పై చిలుకు ఓట్లు పడేలా కృషి చేసి, సిద్దిపేట మున్సిపాలిటీ మూడవ వార్డు (రంగధాంపల్లి) సత్తాను చాటుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులువంగ దుర్గారెడ్డి, ముత్యాల కనక య్య, వంగ అంజి రెడ్డి, నిమ్మ మధుసుదన్ రెడ్డి, వంగ వెంకటరాం రెడ్డి, నిమ్మ ప్రతాప్ రెడ్డి, నిమ్మ కిష్టరెడ్డి, నిమ్మ శ్రీకాంత్ రెడ్డి, నిమ్మ రాంరెడ్డి, దుర్గారెడ్డి (రేషన్), నిమ్మ సాయి రెడ్డి,నిమ్మ అంజిరెడ్డి,నిమ్మ సంజీవ రెడ్డి,నిమ్మ ముత్యం రెడ్డి,నిమ్మ మహేందర్ రెడ్డి,నిమ్మ సు ధాకర్ రెడ్డి,వంగ రాజిరెడ్డి, వంగ రాజశే ఖర్ రెడ్డి, చెప్యాల శ్రీకాంత్ రెడ్డి, వంగ జైపాల్ రెడ్డి, వంగ కనకరెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, రెడ్డి సం ఘం సభ్యు లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే బీఆర్ఎస్ గెలుపు

నవతెలంగాణ-రాయపోల్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, జెడ్పిటిసి లింగాయ పల్లి యాదగిరి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం,



అభివృద్ధి పథకాలను సమవుజ్జీగా ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని అభి వృద్ధి ప థంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.గత మూడు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, బిజెపి పార్టీకి ఓటు వేస్తే గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు మాటలు తప్ప చేతలు లేవన్నారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీని, మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కూడా కేసీఆర్ అన్నారు. కావున దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్,ఎంపీటీసీ వెంకటయ్య,నాయకులు పాల రామ గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్షులు స్వామి,ప్రభాకర్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

దేశం మొత్తం తెలంగాణ ఎన్నికల వైపు చూస్తోందని గజ్వే ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి అన్నారు. ఆదివారం 18వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ పాతురి సుధాకర్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గజ్వేల్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ కు ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు.ప్రతి కార్యకర్త లక్ష్యం లక్ష మెజారిటీగా ఉద్యమ స్ఫూర్తితో తీసుకొని హ్యాట్రిక్ విజయంతో ఆయనకు కానుక ఇద్దామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్ , కౌన్సిలర్లు రజిత గౌడ్, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. సిసంతోష్ గుప్త, నేతలు శ్రీనివాస్, కొట్టాల యాదగిరి, విరాసత్ అలీ, సత్యనారాయణ గుప్త, బొగ్గుల సురేష్, హైదర్ పటేల్, మల్లేశం గౌడ్, నర్సింగరావు, అమరేందర్ రావు, రమణ రెడ్డి, జయరాం రెడ్డి, విద్యాకర్, నారాయణ రెడ్డి, అతేల్లి రవీందర్, ప్రవీణ్, బిక్షపతి, అజర్, సంపత్, ప్రమోద్, మొయిన్, దాసు, మహిళా నాయకులు బాలమణి, రజియా, ఫర్జన, వార్డ్ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

2023 ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై మెదక్ ఎంపీ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని, కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, పెద్ద గుండవెళ్లి గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెళ్లి గ్రామంలో ఆదివారం మెదక్ ఎంపీ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి అన్నారు. దుబ్బాక గడ్డపై తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతక ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ఓటేస్తే కరెంట్, బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెట్టే రోజులు వస్తాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని దీవించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు.ఈ సారి ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తు ఓటేసి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు గారి ప్రేమ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ చిన్ని సంజీవ్ రెడ్డి , పార్టీ నాయకులు రవి, మల్లారెడ్డి, పంజా సత్యం, భాస్కర్, వేణు, బుచ్చి రెడ్డి, యాదగిరి, నక్కల రాఘవ రెడ్డి, మూర్తి కర్నాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

పని చేసేవాడికి పట్టం కట్టండి



నవతెలంగాణ-దుబ్బాక

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుంటున్నారని, దొంగలకు కాదు పనిచేసే వాడికే పట్టం కట్టాలని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు కోరారు. ఆదివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపై దాడికి తనకు సంబంధం లేదన్నారు. అన్యాయంగా తనపై నిందలు మోపుతున్నారన్నారు. హత్యా రాజకీయాలు చేయడం తనకు రాదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత లచ్చపేట ఎలా ఉంది, లచ్చపేటలో ఏం అభివృద్ధి జరిగిందనేది ప్రజలు గమనించాలన్నారు. ఏళ్ల తరబడి కాని పనుల్ని ఈ రెండున్నరేళ్లలోనే పూర్తి చేయించానన్నారు.మంత్రి హరీష్ రావు రూ.150 కోట్లు కోమటి చెరువు పై చేసిన ఖర్చు తో దుబ్బాక నియోజకవర్గంలోని 150 గ్రామాలు అభివృద్ధి జరిగేవని స్పష్టం చేశారు.రూ.20 కోట్లు అప్పు తెచ్చి మున్సిపల్ లో రోడ్లు వేశారని అప్పు వల్ల ప్రతి నెత్తిపై రూ.10 వేల పన్ను భారం పడుతుందని ఆరోపించారు.కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనకు మరోసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్,ఎస్ఎన్ చారి,దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు సుభాష్ రెడ్డి,శివ,కౌన్సిలర్ మట్ట మలా రెడ్డి, ఎంపీటీసీలు పనికి రవి గౌడ్,బొల్లారం కనకయ్య, నాయకులు అవధూత బాలరాజు,బొమ్మర్ల సంపత్, కళ్యాణ్, కిషన్ గౌడ్,న్యాలపల్లి మహేష్,శివ, రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్‌ను గెలిపించుకుందాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి హుస్నాబాద్‌ను ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. మచ్చలేని నాయకుడిగా పేరుపొందిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరించారు.

పొన్నం ప్రభాకర్ విజయం ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఖాయమని వైఎస్సార్ టీపీ నంగునూరు మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ తెలిపారు. ఆదివారం పొన్నం ప్రభాకర్ మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గంలో నంగునూరు మండల వైఎస్సార్ టీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న స్పందన చూస్తే విజయ దుందుభి మోగించడం ఖాయమని తెలియజేశారు. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను ప్రజలు ఓటు ద్వారా చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ బీఎల్‌ఏలకు అవగాహన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఓటర్ లిస్ట్‌పై బీఎల్‌ఏలకు ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ గోపీనాథ్ పలనియప్పన్ ,హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, బెజ్జెంకి బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లవుడ్య బిక్య నాయక్, బీసీ సెల్ బాలన్న, శ్రీకాంత్ బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపిన మంత్రి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి ఎమ్మెల్యే మాణిక్ రావును మరోసారి గెలిపించాలని ఇటీవల మంత్రి హరీశ్‌రావు ముఖ్య కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. దీంతో కార్యకర్తల్లో నూతన జోస్ కనిపిస్తోంది. పట్టణంలో గ్రామాల్లో కూడా టిఆర్ఎస్ శ్రేణులు తమ ప్రచార వేగాన్ని పెంచి ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అభివృద్ధి జరగలేదని పలు గ్రామాల్లో ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నప్పటికీ వారిని నచ్చజెప్పేందుకు వేసిన ప్రణాళిక విజయవంతం అవడంతో అదే ప్రణాళికను నియోజకవర్గం మొత్తం అమలు చేయడానికి బీఆర్ఎస్ శ్రేణులు కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. సామాజిక ఉద్యమకారుడు కేజర్ యాఫాఈను మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్‌లో చేరాలని ఆయన కార్యాలయానికి వెళ్లి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. ఆయన నిర్ణయాన్ని ప్రకటించకపోయినప్పటికీ ఆయన అభిమానులు బీఆర్ఎస్‌లోనే చేరతాడని ప్రచారం కొనసాగుతుంది. ఇప్పటివరకు నిర్ణయం వెలువడుతుందో చూడాలి మరి.

కారు గుర్తుకు ఓటేసి సతీష్ అన్నను గెలిపిద్దాం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కారు గుర్తుకు ఓటేసి వొడితల సతీష్ కుమార్ ను గెలిపించుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఇంటింటికి పంపిణీ చేస్తూ వొడితల సతీష్ కుమార్ ను గెలిపించాలని కోరారు. గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నాయకుడుని ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, ఐలేని అనిత, కౌన్సిలర్లు వాల సుప్రజ నవీన్ రావు, పెరుక భాగ్యరెడ్డి, హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, యండి అయూబ్, ఐలేని శంకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్ రెడ్డి, మాజీ ఛైర్మన్ సుద్దాల చంద్రయ్య, బండి పుష్ప, డాక్టర్ కొంకటి రవి, లక్ష్మణ్ నాయక్, భాష వేణి రాజయ్య, గంధె చిరంజీవి మణిహాస్ శ్రీనివాస్ స్వరూప, దొంతరబోయిన శ్రీనివాస్, రాజేష్, సుధా, భారతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కోహెడ



హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌నే గెలిపించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి కోరారు. ఆదివారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరెపల్లి సర్పంచ్ లావుడ్య సరోజన దెవేందర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్ రావుకు 1.50 లక్షల మెజార్టీ ఖాయం

నవ తెలంగాణ-సిద్దిపేట



ఏడవసారి సిద్దిపేట అసెంబ్లీ నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మంత్రి హరీశ్ రావుకు లక్ష యాభై వేల మెజార్టీ ఖాయమని 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం వార్డులో ఇంటింటికి తిరుగుతూ మంత్రి హరీశ్ రావుకు ఓటేయాలని అభ్యర్థించారు. హరీశ్‌రావుకుఈసారి లక్ష యాభై వేల మెజార్టీ ఇవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ ఇర్షాద్ హుస్సేన్, నాయకులు కర్ణాకర్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రకు వెళ్లిన పొట్లపల్లి విద్యార్థులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్ర రామప్ప, లక్నవరంకు వెళ్లారు. విద్యార్థులకు విహారయాత్రలతో మానసికంగా ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. రామప్ప, లక్నవరంలో ఆలయాల ప్రత్యేకత పై విద్యార్థులకు వివరించారు.

జర్నలిస్టు శంభులింగంపై దాడి తగదు

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవ తెలంగాణ-మిరు దొడ్డి/దౌల్తాబాద్



జర్నలిస్టులను ప్రజాప్రతినిధులు వాడుకొ ని స్వార్థ రాజకీయాల కోసం వారిపై దాడి చేయడం సరికాదని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు శంభులింగంపై బీఅర్ఎస్ దాడి చేయడం తగదన్నారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఇటీవల దాడికి గురైన జర్నలిస్టు శంభులింగంను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న వివాదాన్ని సముదా యించిన నిలువరించిన పాపానికి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ఎన్నికల సమయంలో ఎంపీకి, జర్నలిస్టులకు రక్షణ కరువడం చూస్తుంటె శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమౌతుందన్నారు. జర్నలిస్టులపై దాడి పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిగా బావిస్తున్నామన్నారు. దాడులు చేయడం పరికిపంద చర్య అన్నారు. శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ఈ దాడిని జర్నలిస్టు, ప్రజా సంఘాలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.మహెష్, గట్టు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

చేయూతనందించిన ఆపన్నహస్త మిత్ర బృందం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గుండె వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆపన్న హస్త మిత్రబృందం చేయూతనందించింది. ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞా పూర్‌లో మిత్ర బృందం 82వ ఆర్థిక సహాయ కార్యక్రమం నిర్వహించారు. ప్రజ్ఞాపూర్‌కు చెందిన కే.సాయి సుష్మిత గుండె వ్యాధితో బాధపుతున్నదని తెలుసుకున్నామన్నారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు చేయూతనందిం చామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్, సభ్యులు, ధనరాజ్, కృష్ణా, సత్యనారాయణ, యాదగిరి, భాస్కర్ రెడ్డి, బాలశేఖర్ రెడ్డి, రాంబాబు, మల్లిఖార్జున, రమేష్, రాజేశం,బాబు, నాగభూషణం, సాయిచంద్,వేణుతో పాటు కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, దుర్గా ప్రసాద్,మాజీ కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయగిరి బిక్షపతి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ సబ్జెక్టులో అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ గిరి బిక్షపతి తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ నీట్, సెట్, పీహెచ్ డి, ఇంగ్లీషు, తెలుగు బోధనలో నైపుణ్యం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో 7 తేదీ వరకు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ విజయగిరి బిక్షపతికి అందజేయాలన్నారు. పూర్తి సమాచారం కోసం హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

కేసీఆర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలతో కలిసి కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, ప్రజల అభివృద్ధి కోసం పరితపించే నాయకులను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు ఏమాత్రమైనా అభివృద్ధి చేశారా అని ప్రజలు, ఓటర్లు ఆలోచించాలలన్నారు. అభివృద్ధి చేస్తున్న పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, సర్పంచ్ నర్సింలు, లక్ష్మణ్ యాదవ్, సుగుణాకర్ రెడ్డి,తుమ్మల కనకయ్య మహేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు తిరిగి మూడోసారి అధికారములోకి తెచ్చి పెడ్తాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో సర్పంచ్ చెరకు చంద్రమోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధుతో కలిసి బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటీసీ పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ జె.వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణా గౌడ్, సమన్వయ సమితి సభ్యులు ,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, చిన్న మల్లయ్య, ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు రమేష్ గౌడ్ , సర్పంచ్ బల్ చంద్రం, రవీందర్ రెడ్డి, బల్ రాజు, కుమార్ గౌడ్, బాపి రెడ్డి, సత్యనారాయణ, సాజిద్ , ఎల్లం, కన్నా యాదవ్ , పొట్ట యాదగిరి, నాగరాజు, వడ్ల నరెష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంటపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్

నవతెలంగాణ-కోహెడ



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఎర్రగుంటపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని వరికోలు, రాంచంద్రాపూర్, వింజపల్లి, ఎర్రగుంటపల్లి, గొట్లమిట్ట, నారాయణపూర్ గ్రామాలలో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి అసెంబ్లీలో చర్చించే సత్తా తనకు ఉందని కాబట్టి కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గత 9 సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధిలో కుంటుపడిపోయిందన్నారు. ఆరు గ్యారంటీ హామీలతో మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేశారన్నారు. ఈ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో పలువురు సర్పంచ్‌లు, ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ బస్వరాజు శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, నాయకులు దొమ్మాట జగన్‌రెడ్డి, శెట్టి సుధాకర్, దూలం శ్రీనివాస్, రాచూరి శ్రీనివాస్, లింగం, ననువాల ప్రతాప్‌రెడ్డి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో రఘునందన్ రావు పర్యటన



నవ తెలంగాణ-తొగుట

మండలంలోని లింగపూర్ గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మద్దతుగా చిక్కుడు చంద్రం ముదిరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఈ సారి దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్ రావుకు తమ ఓటు వేస్తామని హామీ ఇద్దామన్నారు. దుబ్బాక అభివృద్ధి రఘునందన్ రావుతోనే సాధ్యమని ఈ ఎన్నికలలోరఘున్నను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ తొగుట మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, మండల ఉపాధ్యక్షులు నంట స్వామి రెడ్డి, ఐ.చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చైతన్య బాలరాజు, ఆంజనేయులు, భూమయ్య, స్వామి, రాములు చింటూ ప్రవీణ్ బూత్ కమిటీ మెంబర్స్ మహిళ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



నవంబర్ 30న జరిగే ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ ఆఫిసర్ రమేష్ బాబు, ఏసీపీ సురేందర్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ బూత్‌లను వారు చెక్ చేసి, పలు సూచనలు చేశారు. ఎలక్షన్స్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పోలింగ్ బూత్ వద్ద చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ వీ.రవికుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కురుమల ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-మద్దూరు



జనగామ జిల్లా కేంద్రంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం కోసం జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కురుమల ఆత్మీయ సమ్మేళనానికి మండలానికి చెందిన పలువురు నాయకులు తరలివెళ్లారు. మద్దూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కురుమ సంఘం మండలాధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కురుమ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కురుమలు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు ,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, బెల్లపు యాదయ్య, జంగిటి కమలాకర్, సుర్ణ ఐలయ్య, చెట్కూరి తిరుపతి, మేక గోపాల్, చెవిటి మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజలకు కాపలాదారుడుగా పనిచేస్తా

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా యావత్ గజ్వేల్‌కు కాపలాదారుడుగా పనిచేస్తానని గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం.గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ నాయకుల కార్యకర్తల సమావేశంలో ఈటల పాల్గొన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధితో పాటు గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల తెలంగాణ పాలనలో గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ బాధితులు చాలామంది ఉన్నారని, తాను కూడా కేసీఆర్ బాధితున్ని కాబట్టి గజ్వేల్ ప్రజలందరికీ తాను అండగా ఉంటానన్నారు. గజ్వేల్ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరక్తి చెందారని, ఏ గ్రామానికి వెళ్లిన తనను ఆశీర్వదించి ఓటు వేస్తామంటున్నారన్నారు. ఎన్నికల చట్టం కొరడా జులుపుతుందని అధికారులు చట్టాలకు లోబడి పని చేయాలని, లేదంటే ఎన్నికల సంఘం పనిష్మెంట్ తప్పదన్నారు. హరీష్ రావు గజ్వేల్‌లో వేలు పెడితే మేము సిద్దిపేటలో వేలు పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు గాడి పల్లి భాస్కర్, కప్పర రాంప్రసాదరావు, రాంరెడ్డి, టేకులపల్లి రామిరెడ్డి, ఉప్పల మధు, శ్రీనివాస్, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అనూఫ్, చంద్ర బోస్, రామచంద్ర చారి, బండారు మహేష్, మనోహర్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




లయన్స్ క్లబ్ ప్రెడెన్షియల్ లీడర్షిప్ మెడల్ అవార్డుకు డాక్టర్ అనంతరెడ్డి

నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ ప్రెడెన్షియల్ లీడర్షిప్ మెడల్ అవార్డుకు లయన్స్ క్లబ్ జాయింట్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రెటరీ డాక్టర్ కే.అనంతరెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం కొంపల్లిలో జరిగిన 320 డి మల్టిపుల్ కన్వెన్షన్ కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ సునీల్ కుమార్, డిస్టిక్ గవర్నర్ లక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనంతరెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా లైన్స్ క్లబ్లో ఏర్పాటు, సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగాను ఈ అవార్డు వచ్చినట్లు ఆయన తెలిపారు. లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయానికి బీటలు

- నిర్మించిన ఆరేండ్లకే పగుళ్లు
- భయం గుప్పిట్లో సిబ్బంది విధుల నిర్వాహణ



నవతెలంగాణ-జహీరాబాద్

ఆరేండ్ల క్రితం జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం బీటలు వారింది. దాంతో భయం గుప్పిట్లో కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. 2016లో అప్పటి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి డీఈ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.66.15 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. 2017లో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఈ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. నిర్మాణం చేపట్టి కనీసం ఆరేండ్లు కూడా పూర్తి కాకుండానే కార్యాలయ భవన గోడలు బీటలు వారాయి. దాంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని కార్యాలయ సిబ్బంది భయం గుప్పిట్లో విధులు నిర్వహిస్తున్నారు. కాగా భవనం నిర్మించి కనీసం పదేండ్లు కూడా కాకముందే పగుళ్లు రావడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. అధికారులు నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు. దానికి తోడు క్వాలిటీ కంట్రోల్ అధికారులు సరిగ్గా పరిశీలన చేయకపోవడంతోనే ఇష్టారాజ్యంగా నిర్మాణం జరిగిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని చెబుతున్నారు. అలాగే డీఈ కార్యాలయ నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలో తీసుకోవాలని కోరుతున్నారు.

తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం ఆయన తనయుడు చింతా సాయినాథ్ సంగారెడ్డి పట్టణంలోని 1,2వ వార్డులో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి అభివృద్ధి కావాలంటే చింతా ప్రభాకర్‌కి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం తపించే నాయకుడు చింతా ప్రభాకర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వర్లు, నర్సింలు, మాజీ కౌన్సిలర్ శ్రీరామ్ వెంకట్, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

సోలక్పల్లిలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్‌పల్లి, ఇమామ్ నగర్ గ్రామాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, వెంకటేశం గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోలక్ పల్లి ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, గ్రామాధ్యక్షులు కృష్ణ గౌడ్, పీఏసీ చైర్మెన్ గోపాల్ రెడ్డి,శాంత వర్ష రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంటి క్రాంతి కిరణ్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-వటపల్లి

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ గెలుపు ఖాయమని ఆందోల్ ఆత్మగౌరవ కమిటీ చైర్మెన్, బీఆర్ఎస్ మాజీ సీనియర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరభద్ర రావు ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పోతులబోగుడ గ్రామానికి చెందిన క్రాంతి కిరణ్ స్థానిక నాయకుడు అని.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారన్నారు. అందుకే క్రాంతి కిరణ్‌ను ప్రజలు మళ్లీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ సంతోష్ కుమార్, హనుమాన్ ఉన్నారు.

మున్నూరు కాపులపై చిన్నచూపు సరికాదు



నవతెలంగాణ-పుల్కల్

రాష్ట్రంలో 22శాతం ఉన్న మున్నూరు కాపు లను రాజకీయాల్లోకి రాకుండా కేవలం ఓటు బ్యాంకు గుర్తించి.. చిన్నచూపు చూస్తుండడం ఎంతవరకు సమంజసం అని మున్నూరు కాపు అధ్యక్షులు మల్లేష్ పటేల్ మండిపడ్డారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాల్లో ఏ ఒక్కటి కూడామున్నూరు కాపులకు టికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున గాలి అనిల్ కుమార్ పేరును మొదట్లో ఖరారు చేసినప్పటికి.. కొందరు నాయకులు డబ్బులను ఆశించి ఆ టిక్కెట్‌ను వేరే అభ్యర్థికి ఖరారు చేవారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గాలి అనిల్ కుమార్‌కు నర్సాపూర్ నియోజకవర్గ టికెట్టు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మున్నూరు కాపుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో నివసించే వారందరూ ఇక్కడి బిడ్డలే



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణలో నివసించే ప్రతీ ఒక్కరూ ఇక్కడి బిడ్డలేనని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన రాయలసీమ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఉపాధి అవకాశాల కోసం ఉన్న ఊరుని వదిలేసి పటాన్చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారందరి అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ బాధ్యత అని అన్నారు. అనంతరం ఇస్నాపూర్ రాయలసీమ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్‌రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, బండ రాజు, రాంప్రసాద్, సుధాకర్, కృష్ణారెడ్డి, పాములేటి, చిన్నా మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ నుంచి బీదర్ సరిహద్దు వరకు బీటీరోడ్డు..



నవతెలంగాణ-న్యాల్‌కల్

నిజాంపేట్ నుంచి నారాయణఖేడ్, మనూర్, న్యాల్‌కల్ మీదుగా బీదర్ సరిహద్దు వరకు రెండు లైన్ల బీటీరోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.454కోట్లతో 46 కిలోమీటర్ల మేర చేపట్టిన బీటీరోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రోడ్డు విస్తరణ పనులకు భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అందించే ప్రక్రియ జరుగుతుందన్నారు.

తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఏఐసీసీ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కె.హెచ్. మునప్ప ధీమా వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ పట్టణంలోని కీ.శే పట్లోళ్ల కిష్టారెడ్డి నివాసంలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని.. 75 సీట్లకు పైగా పక్కాగా వస్తాయన్నారు. కేసీఆర్ పతనం ప్రారంభమైందని.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, షాదుల్లా, యూత్ కాంగ్రెస్ నాయకులు లోకేష్ రెడ్డి, గుండెరావు, ప్రభాకర్ రెడ్డి, పండరెడ్డి, సంఘన్న, శంకర్ ముదిరాజ్, యాదవ రెడ్డి, దిగంబర్ రెడ్డి, శివాజీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-మునిపల్లి

ఎన్నికల సమయంలో పల్లెలకు వచ్చి కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయ మాటలను నమ్మొద్దని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండలం లోని పెద్దగోపులారం, పోల్కంపల్లి, చిన్నచెల్మెడ, మల్లికార్జున్పల్లి, మల్లారెడ్డిపేట, బుసారెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రైతులకు అండగా నిలిచి.. వారి అభ్యున్నతికి కృషి చేశామన్నారు. తాను స్థానికంగా ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నానని.. కానీ పట్నంలో ఎక్కడో ఉండేటోళ్లు ఎన్నికల టైంలో ఓట్లు అడిగేందుకు ఊళ్లోకి వస్తున్నారన్నారు. వారి మోసపూరిత మాటలను నమ్మొద్దని దామోదర నరసింహను ఉద్దేశించి అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామాల్లోని అంబేద్కర్, బసవేశ్వర విగ్రహాలకు పూలమాలలు వేశారు. అలాగే ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసీ పైతర మీనాక్షి, ఎంపీపీ శైలజ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, సర్పంచులు కీర్తికుమారి, విజయ్ భాస్కర్, విమలమ్మ శివజ్యోతి, స్వప్న, హిమబిందు, ఎంపీటీసీలు రాజశేఖర్, శివకుమార్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిన్నారం ఎంపీపీ డి.రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎం.నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా ఏర్పాటు చేసి కేక్ కట్ చేయించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రతీ కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు పెంటారెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, రామాగౌడ్, శ్రవణ్‌రెడ్డి, రాహుల్ యాదవ్, భూషణం గౌడ్, రవీందర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కావలి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని మండల జెడ్పీటీసీ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే స్పందించి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబాల గురించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎందరికో ఆర్థిక సాయాలు అందజేశామని.. మృతుని కుటుంబానికి సాయం అందజేయిస్తామన్నారు. సర్పంచ్ సుంచు రేణుక స్వామి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వావిలాలలో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వావిలాల, కొడకంచి, మాదారం, నల్తూరు, లక్ష్మీపతి గూడెం గ్రామాల్లో పటాన్చెరు అసెంబ్లీ సెగ్మెంట్ బీజేపీ అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ బృందం ఆదివారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి కురుపాల నర్సింగరావు రాజిరెడ్డి జగన్‌రెడ్డి, రమేష్, సుధాకర్, శ్రీనివాస్, బీజేపీ మండల శ్రేణులు పాల్గొన్నారు.



ఇంద్రేశంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని ఇంద్రేశం గ్రామంలో బీఆర్ఎస్ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆది వారం ఉదయం ఎన్నికల ప్రచాం ాన్ని ప్రారంభించారు. శ్రీసాయి కాలనీలో గల సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం కాలనీలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఇంద్రేశం గ్రామ పరిధిలో సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతీ కాలనీలో సీసీరోడ్లు, అంతర్గత మురికి కాలువ్లఉ, పార్కులు నిర్మించామని.. ఇంటింటికీ మంచినీరు అందించామన్నారు. ఈ ఎన్నికల అనంతరం ప్రతీ గ్రామానికి అంబులెన్స్ అందించడంతో పాటు ఆసరా పెన్షన్‌ను రూ.5000 పెంచుతామన్నారు. కొనసాగుతున్న సంక్షేమం అభివృద్ధి మరింత ముందుకు వెళ్లాలంటే బీఆర్ఎస్ విజయానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ శివ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, బండి శంకర్, కుమార్ గౌడ్, శివ శంకర్ గౌడ్, నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు దుర్గా రెడ్డి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని నష్టపరిస్తే.. ఏకధాటి రాజీనామాలు చేస్తాం



నవతెలంగాణ-హత్నూర

కాసాల వ్యవసాయ సహకార సంఘాన్ని నష్టపరిస్తే అందరం ఏకధాటిగా రాజీనామాలు చేస్తామని ఆ సంఘం డైరెక్టర్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ... కాసాల, రెడ్డి ఖానాపూర్ రెండు గ్రామాలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మెన్ దామోదర్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత చైర్మెన్ ఎన్నికల్లో జిల్లా చైర్మెన్ పదవి ఈ సొసైటీకి వస్తుందని దామోదర్ చెప్పడంతో.. రెండు గ్రామాల డైరెక్టర్లం కలిసి ఏకగ్రీవంగా ఆయన్ను ఎన్నుకున్నామన్నారు. కానీ జిల్లా చైర్మెన్ పదవి రాలేదన్నారు. అయితే దామోదర్ రెడ్డి మాత్రం కాసాలకు సంబంధించిన సొసైటీకి నష్టం వాటిల్లే ప్రయత్నాలు తీసుకవచ్చారని ఆరోపించారు. కాసాల సొసైటీకి ప్రధాన ఆదాయ వనరు ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నారు. అయితే చైర్మన్ అనాలోచిత నిర్ణయం వల్లనో లేదా స్వార్థ ప్రయోజనాల కోసమో కొనుగోలు కేంద్రాలను జై కిసాన్ సంస్థకు ఇవ్వడానికి ఆర్డర్ కాపీ తీసుకువచ్చారన్నారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సొసైటీకి సంబంధించిన డైరెక్టర్ల తీర్మానం లేకుండా ఏ విధంగా ఆర్డర్స్ కాపీ తీసుకు వచ్చారని నిలదీయగా.. చైర్మెన్ బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి వివరించగా.. ఆ ఆర్డర్ కాపీని రద్దు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఆర్డర్ కాపీపై చర్యలు చేపట్టకపోతే స్థానిక ప్రజాప్రతినిధులను ప్రజలను కలుపుకొని సొసైటీ సభ్యులందరం కలిసి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికైనా సొసైటీ రక్షణ కోసం చైర్మన్ సహకరించకపోతే.. 'చైర్మన్ దామోదర్ రెడ్డి హటావో.. కసాల సొసైటీ బచావో' అనే నినాదంతో ముందుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రావులకోరి వెంక టేశం, చాకలి బాగయ్య, అందోలు నర్సింలు, నరసింహారెడ్డి, అచ్చిని రాములు, వాగుల గడ్డ సంధ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి.. ప్రభాకరన్నను గెలిపించాలి

నవతెలంగాణ-దుబ్బాకరూరల్



మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎంపీటీసీ మాధవి చంద్రశేఖం రెడ్డి పెద్దగుం డవెల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అందు లో భాగంగా ఓ ఇంటి వద్ద వృద్ధ మహిళతో వారు కేసిఆర్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలు వివరిస్తుండగా.. కేసిఆర్ వల్లనే ప్రతీనెల రూ.2016 పెన్షన్ పైసలు బ్యాంకుల్లో జమ అవుతున్నాయని ఆ వృద్ధురాలు తెలిపింది. పెద్ద గుండవెల్లి వార్డ్ మెంబర్ ప్రశాంత్, పద్మనాభునిపల్లి సర్పంచ్ పర్శా రాములుతో కలిసి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను మాధవి చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో వారీ వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

ఆరోగ్యం బాగాలేకున్నా.. ప్రజా సేవలో ఉన్నా



నవతెలంగాణ-సదాశివపేట

ఆరోగ్యం బాగాలేకున్నా నిత్యం ప్రజా సేవలోనే ఉన్నా అని.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తనను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని సూరారం, తంగడపల్లి, తంగడపల్లి తాండాల్లో శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తనకు ఆరోగ్యం బాగాలేకున్నా నిత్యం ప్రజా సేవలో ఉండి.. ఏ క్షణం ఫోన్ చేసినా ప్రజలకు అందుబాటులో ఉన్నాన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, సూరారం సర్పంచ్ రజియా బేగం, సలావుద్దీన్, తంగడపల్లి సర్పంచ్ సిద్ధన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, త్రిష

నవతెలంగాణ-వట్‌పల్లి



పశువులకు నీళ్లు పెడుతుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మేడుకుంద గ్రామంలో జరిగింది. మృతుని కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొల్లరేపల్లె చిన్న భూమయ్య(40) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే శనివారం మధ్యాహ్నం ఎడ్లకు నీళ్ల తాపించడానికి గ్రామ శివారులోని బావి వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావి గుంతలో పడిపోయాడు. అతనికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. పత్తి చేన్లలో పశువులు తిరుగుతున్నప్పటికీ వ్యక్తి కనిపించ కపోవడంతో పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు బావి వద్దకు వెళ్లి పరిశీలించగా.. బావిలో భూమయ్య మృతి చెంది కనిపించాడు. ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోద రాజనర్సింహ కూతురు త్రిష. ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ వేర్వేరుగాహాజరై.. నివాళ్లర్పించారు.

ఆత్మీయ సమ్మేళనాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు, అమీన్పూర్

పటాన్ చెరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు క్షత్రియులు, పటాన్చెరులో నిర్వహించిన శ్రీకాకుళం సంక్షేమ సంఘం, శెట్టిబలిజ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాలు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిఎంఆర్ విజయానికి సంపూర్ణ మద్దతు అందిస్తామని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన బడుగు బలహీనవర్గాల కులాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేయడంతోపాటు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నా రన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోనూ అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్పనగేష్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు రంగదాంపల్లి రెడ్డిసంఘం ఏకగ్రీవ మద్దతు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



అభివృద్ధి మంత్రి.. అపర భగీరథుడు మంత్రి హరీశ్‌రావుకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఉంటుందని సిద్దిపేటఅర్బన్ మండల పరిధిలోని మూడో వార్డుకు చెందిన రంగధాంపల్లి రెడ్డి సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజనర్సు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగనాగిరెడ్డికి ఆదివారం ఈ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఆదివారం అందజేశారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేశాడన్నారు. కాబట్టి తమ పూర్తి మద్దతు తనకే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు వంగ దుర్గారెడ్డి, ముత్యాల కనకయ్య,వంగ అంజిరెడ్డి, నిమ్మ మధుసుదన్ రెడ్డి,వంగ వెంకటరాం రెడ్డి,నిమ్మ ప్రతాప్ రెడ్డి,నిమ్మ కిష్టరెడ్డి, నిమ్మ శ్రీకాంత్ రెడ్డి, నిమ్మ రాంరెడ్డి, దుర్గారెడ్డి (రేషన్) నిమ్మ సాయి రెడ్డి, నిమ్మ అంజిరెడ్డి,నిమ్మ సంజీవ రెడ్డి,నిమ్మ ముత్యం రెడ్డి,నిమ్మ మహేందర్ రెడ్డి,నిమ్మ సుధాకర్ రెడ్డి,వంగ రాజిరెడ్డి, వంగ రాజశేఖర్ రెడ్డి,చెప్యాల శ్రీకాంత్ రెడ్డి,వంగ జైపాల్ రెడ్డి,వంగ కనకరెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

నవతెలంగాణ-హత్నూర

సునీతరెడ్డి, మదన్ రెడ్డి హయాంలో నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని.. ఈ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ అన్నారు. మండలంలోని శేర్‌ఖాన్‌పల్లి శివారులో గల పలుగు పోచమ్మను ఆదివారం దర్శించుకుని ప్రచారం ప్రారంభించారు. రొయ్యపల్లి, శేర్‌ఖాన్‌పల్లి, నాగారం తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. హత్నూర మండల కేంద్రానికి దూరంగా ఉండి జిన్నారం మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాలను ప్రజల అభిప్రాయం మేరకు జిన్నారం మండలంలో కలపడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు బీజేపీలో చేరగా.. కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు సంఘ సాని సురేష్, ఎరుకల యాదగిరి, మల్లేష్ యాదవ్, మండల పార్టీ కార్యదర్శి కొలన్ రవి, బీజేపీ మండల నాయకులు రాజ మల్లారెడ్డి, సతీష్ యాదవ్, వీరస్వామి, ఆది లింగం, ప్రభాకర్, కృష్ణ ముదిరాజ్, సత్యం, అశోక్, బాలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద రూ.19.90 లక్షలు పట్టివేత

సరైన ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-జహీరాబాద్

సరైన ఆధారాల్లేకుండా తరలిస్తున్న రూ.19.90 లక్షల నగదును జహీరాబాద్ నియోజకవర్గంలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. చిరాక్‌పల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మొగుడంపల్లి మండలంలోని మామిడ్గి అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో మహరాష్ట్రలోని ఉమర్గా నుంచి ఓ ఇన్నోవా వాహనంలో రూ.19.90 లక్షలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆ నగదుకు సరైన ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ డబ్బులను జిల్లా ఎన్నికల అధికారి వద్దకు పంపినట్టు ఎస్సై తెలిపారు.



అభివృద్ధి పనులు చూసి ఓటేయండి

నవతెలంగాణ-కోహిర్

గత పదేండ్ల కాలంలో ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండలంలోని మదిరి రాజనల్లి, మాచిరెడ్డిపల్లి, పీచరాగడి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అలాగే కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్‌లతో అన్ని వర్గాల వారికి అండగా నిలిచిందన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపిస్తే.. మరిన్న సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు, మండల ఎన్నికల ఇంచార్జి రామకృష్ణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ స్రవంతి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు రవికిరణ్, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూమయ్య, సుభాష్‌రెడ్డి, గోవర్దన్‌రెడ్డి, కోహిర్ మాజీ సర్పంచ్ కలిం తదితరులు పాల్గొన్నారు.



మండలంలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు, గుర్జకుంట, చిట్యాల, వీరన్నపేట గ్రామాల్లో ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన కేంద్రం బలగాలు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, కేంద్ర బలగాలు,స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-మద్దూరు : దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు వార్డు మెంబర్లు,15 మంది కార్యకర్తలు మద్దూరు జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి, ఆధ్వర్యంలో జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు ఇస్లావత్ నముకు నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఎలక్షన్ బూత్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార బూత్ కమిటీని జెడ్పీటీసీ సభ్యులు గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మ్యాక మల్లేశం, జీవన్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, శ్రీదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామ పంచాయతీ బీఆర్ఎస్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డు సభ్యులు బుస్స శ్రీనివాస్, బాగోతం నరేష్,ఆరుట్ల ఎల్లమ్మ, కొయ్యడ అన్నపూర్ణ, గర్నపల్లి రేణుక,ఆరుట్ల కృష్ణవేణి,రవ్వ సత్తవ్వ ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు కొమ్మూరి రాకేశ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, ఉడుముల భాస్కర్ రెడ్డి, పుర్మ ఆగం రెడ్డి,మహమ్మద్ లాలు, ఎస్. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చుంచు దామోదర్ (57) గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ ఆయన కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించిన తప్పనిసరిగా ఈ సాయం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు రజిత రాజకుమార్, చుంచు మహేష్, చుంచు వెంకటయ్య డ్రైవర్, ఎర్ర వెంకటయ్య, ఎర్రబెల్లి వెంకటపతి, గద్దల శ్రీనివాస్, గడ్డమీద తిరుపతి, చుంచు సమ్మయ్య, యాదగిరి, బిక్షపతి, వెంకటస్వామి, గద్దల అశోక్,రజినీకాంత్,చుంచు రాకేష్, సిబ్బంది చుంచు పర్షరాములు, పొన్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాలు పార్టీలకతీతంగా ఏకం కావాలి

నవంబర్ 11న చలో హైదరాబాద్ సక్సెస్ చేయాలి



నవ తెలంగాణ-గజ్వేల్

మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ మాదిగ ఊపకులాల విశ్వరూప మహా సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగలు కోరారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మోచి కుల పెద్దలు యువకులు, కోడకండ్ల గ్రామ యువకులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేసామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పార్టీలు, సంఘాలకతీతంగా ఏకమై సభను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే ఉజ్వల భవిష్యత్తు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం అధ్యక్షుడు బైరీ రవి, నాయకులు, సురేందర్, వేణు, శ్రీనివాసు, రమేశ్, యాదగిరి, కొడిషల కిషన్, కోడిశల గిరిబాబు, రాజు, ముకేష్, కృష్ణ, నవీన్, కార్తిక్,బాబు తదితులున్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దోహద పడుతాయని జగదేవపూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసీఏస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అన్నారు. ఆదివారం జగదేవపూర్ మండలంలోని మునిగడపలో యువతకు క్రికెట్ టోర్నీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామీణ ప్రాంత యువకులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడలతోపాటు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ టోర్నీలో గెలుపొందిన విన్నర్ జట్టుకు రూ. 10 వేలు, రన్నర్‌గా గెలుపొందిన జట్టుకు రూ.5వేలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఏస్ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్, గుర్రం సుధాకర్, పబ్బ హరీగౌడ్, తలారి శివలింగం, జితేందర్ రెడ్డి, ఐలయ్య గౌడ్, మల్లేశం ముదిరాజ్, దర్శనం మల్లేశం, శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ గుర్రం శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ అణచివేత

ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో అణచివేతకు గురైందని ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్‌లో ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కోదాడ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న నిరంకుశ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. ధరణిలో తప్పులు ఉంటే సరి చేయడానికి కూడా డబ్బులు కట్టాల్సిందేనన్నారు. భూముల సమస్యలు ఉంటే గ్రామస్థాయిలో విచారణ చేసి సవరించాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేసీఆర్‌కు సవాల్ చేస్తున్నానని, నిపుణులు చెప్పే ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలన్నారు. అప్పుడు మా డిమాండులను ఉపసంహరించుకుంటామని, లేకపోతే కేసీఆర్ నీవు నీ మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి ఏప్పుడు



అన్యాయానికి గురవుతుందన్నారు. గెలువాల్సింది నువ్వు నేను కాదనీ, గెలవాల్సింది తెలంగాణ అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ కు తమ మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన చరిత్ర ప్రభాకర్‌కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

ప్రాణాలు కాపాడిన ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి

నవ తెలంగాణ-దౌల్తాబాద్

పెద్దలు ప్రేమకు తిరస్కరించడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దౌల్తాబాద్ మండలంలోని చోటుచేసుకుంది. ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని గోవిందపూర్ గ్రామానికి చెందిన స్వామి రేణుక గత కొంత కాలం నుంచి ఒకరికొకరు ప్రేమించుకుంటున్నారు. అయితే ఈ విషయం వారి తల్లిదండ్రులకు తెలుపగా తల్లిదండ్రులు తిరస్కరించడంతో తీవ్ర మనస్థాపానికి గురై దౌల్తాబాద్ అడవిలోని ఆత్మహత్యానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ ఏస్ఐ చైతన్యకుమార్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి వారి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ..దేశ భవిత యువత పైన ఆధారపడి ఉంది. విద్య ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు గమ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలేగాని యువత తాత్కాలిక ఆకర్షణలకు లోనై నిండు జీవితాన్ని బలి చేసుకుంటున్నది. ప్రేమ పేరుతో వారి లక్ష్యానికి దూరమవుతున్నారు. ప్రేమ పేరుతో కాలక్షేపం చేసే వారిని సహజంగా పెద్దలు మందలిస్తుంటారు. అయితే అది నిజమైన ప్రేమ అని



నిరూపించుకోవాలని ప్రయత్నం చేయకుండా కొందరు జీవితాన్ని అంతం చేసుకోవాలనుకుంటున్నారు. అలా చేసుకోవడం సరైనది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏం. స్వామి, ఎస్.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అందరికి సమన్యాయం



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే అందరికి సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు మిట్టపెల్లి చెన్నారెడ్డి తెలిపారు.అదివారం మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మిట్టపెల్లి చెన్నారెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లోకి అయా పార్టీల శ్రేణుల చేరికలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్,బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అదివారం తెలిపారు. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్,బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఒగ్గు దామోదర్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖాధ్యక్షుడు రెడ్డి రామక్రిష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి కాంగ్రెస్,బీజేపీ శ్రేణుల చేరికలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు బేగంపేట, రాంసాగర్, తలారి వానిపల్లి గామాల్లోని పలువురు కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు అదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై బీఆర్ఎస్ పార్టీలో చేరిన అయా పార్టీల శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

చేపలు కడుగుతూ ప్రచారాన్ని చేసిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ముదిరాజుల ఇంట్లో చేపలు కడుగుతూ వారితో ముచ్చటించి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించగా మంగలి షాపులో ఎంపీపీ బాలేశం గౌడ్ గడ్డం గీస్తూ తన ప్రచారాన్ని నిర్వహించారు. మండల ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మ అభివృద్ధి పథకాలపై అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలకు వివరించారు. కెసిఆర్‌ను మళ్లీ గెలిపించాలని సూచించారు. జగదేవపూర్ ప్రచారంలో మండల పార్టీ బిఅరెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు సంతోష్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగదేవపూర్ కర్ణాకర్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు , ఉపసర్పంచ్ మల్లేష్, వార్డ్ సభ్యులు సత్యం, మహేష్, గణేష్, కర్ణాకర్, నాయకులు శ్రీనివాస్,మారుతి వెంకట్ రెడ్డి, కనకయ్య, కళ్యాణ్, బాలకిషన్,శ్రీనివాస్, బాలరాజు, ప్రశాంత్, స్థానిక నాయకులు యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దు

నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు సర్పంచ్‌ల పొరం అధ్యక్షుడు తుమ్మల బాల రాజులు, తోట అంజిరెడ్డి రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని కాసులాబాద్, మిరుదొడ్డి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమార్, బాబు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఈ నెల 11వ తేదిన తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులతో శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ టెంపుల్ దగ్గర మహాసభకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నారని తెలిపారు. మాదిగ మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ సంఘం నాయకులు, దండోరా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు గుండ్ర నర్సయ్య, సాయి రాములు, ఈది దుర్గయ్య, డాకని చిన్న నర్సయ్య, ఈది యాదగిరి, డాకని కుమార్, రాజీ లక్ష్మీ నర్సయ్య, గుండ్ర నర్సింలు, డాకని బిక్షపతి, డాకని దత్తయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలం ఏర్పాటుతో మరింత అభివృద్ధి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

నూతన మండలం ఏర్పడడంతో అక్బర్‌పేట భూంపల్లి మండలం మరింత అభివృద్ధి చెందాలంటే దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నగరం రవి కోరారు. ఆదివారం మండలంలోని వీరారెడ్డిపల్లి, అల్మాజిపూర్, జంగాపల్లి, మాదన్నపేట గ్రామాల్లో ఇంటింట ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ బిజెపి పార్టీ నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు, శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ ,సురేష్, వెంకట్ రెడ్డి, పోతారం మురళి తదితరులు పాల్గొన్నారు.